PRGI Reg No -“APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 170 సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 10 - ఆగస్టు - 2026 , వెల రూ.5/-

# జాతీయ జెండాతో పాటు మీ అజెండా ఉండాలి

## - సీఎం చంద్రబాబు

- నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- విజయవాడలో కార్యక్రమం... హాజరైన సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు
- జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా
- అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్
- ద్రౌపది ముర్ము స్ఫూర్తితో ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతకు ఉద్బోధ



**నేటి శుభోదయ, విజయవాడ :** అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు.

**ప్రతి వ్యక్తి ఒక శక్తి.. ద్రౌపది ముర్ము ఆదర్శం :** సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం...

2

## రాజమండ్రి ప్రమాద ఘటనలో గాయపడిన ప్రియాంక మృతి

రాజమండ్రి రోడ్డు ప్రమాద బాధితురాలు, మెడికో ప్రియాంక చికిత్స పొందుతూ కన్నుమూత

సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన వైనం

మరణాన్ని ధ్రువీకరించిన వైద్యులు

ప్రమాదానికి కారణమైన ఇద్దరు నిందితులు ఇప్పటికే అరెస్ట్



**నేటి శుభోదయ, రాజమండ్రి :** రాజమండ్రిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మెడికో ప్రియాంక మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. గత ఐదు రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె శుక్రవారం తుదిశ్వాస విడిచింది. ఓ వైద్యురాలిగా ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రియాంక అర్ధాంతరంగా తనువు చాలించడంతో ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే, ఆగస్టు 3వ తేదీన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలోని ప్రసాదిత్యమాల్ ప్రాంతంలో ప్రియాంక తన స్కూటర్‌పై వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన సురవరపు దశ్వంత్, ఆండ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్స్ అనే ఇద్దరు యువకులు ఆమె స్కూటర్‌ను ఉద్దేశపూర్వకంగా మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను రాజమండ్రిలోని స్థానిక ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని కిమ్స్‌కు తరలించారు. అక్కడ ఆమెను కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించారు.....

2

## నా రాజీనామాకు కారణమదే

### - తొలిసారి స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్

రాజీనామాపై మౌనం వీడిన ధర్మేంద్ర ప్రధాన్

జెన్-జీ విద్యార్థులను కొందరు తప్పుదోవ పట్టించారని ఆరోపణ

తనపై నిరసనల వెనుక నవీన్ పట్నాయక్ ఉన్నారని విమర్శలు

ప్రధాన్ పై విమర్శలకు పోలీసుల లాఠీఛార్జే కారణమన్న బీజేడీ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** నీట్ పేపర్ లీక్ వివాదంపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన బీజేపీ సీనియర్ నేత, సంబల్‌పూర్ ఎంపీ ధర్మేంద్ర ప్రధాన్ తొలిసారిగా ఆ అంశంపై స్పందించారు. విద్యార్థులను (జెన్–జీ) తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరిగాయని, అందుకే తాను రాజీనామా చేశానని .....

2

## స్వాతంత్ర్య పోరాటానికి ‘క్విట్ ఇండియా’ కొత్త శక్తినిచ్చింది - ప్రధాని మోదీ

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- క్వి'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- క్విఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



2

## బ్రహ్మోస్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన గిరాకీ.. కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు!

- ఆపరేషన్ సిందూర్‌తో బ్రహ్మోస్‌కు అంతర్జాతీయంగా భారీ డిమాండ్
- పాక్ వద్ద ఉన్న చైనా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను విజయవంతంగా ఛేదించిన క్షిపణి
- వియత్నాం, ఇండోనేషియాతో వందల మిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా దేశంలోని నాలుగు కేంద్రాల్లో ఉత్పత్తి వేగవంతం

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** భారత అమ్ములపొదిలోని బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణికి అంతర్జాతీయంగా గిరాకీ అమాంతం పెరిగింది. ముఖ్యంగా, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఈ క్షిపణి చూపిన అద్భుతమైన పనితీరు, దాని కచ్చితత్వం, విధ్వంసక శక్తి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆపరేషన్ తర్వాత బ్రహ్మోస్ కొనుగోలుకు పలు దేశాలు తీవ్ర ఆసక్తి చూపుతుండగా, ఇప్పటికే కొన్ని దేశాలతో భారీ ఒప్పందాలు కూడా ఖరారయ్యాయి. ‘ది వీక్’ పత్రిక ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, ఈ



క్షిపణి కొనుగోలుకు చర్చలు వేగవంతమయ్యాయి 2022 జనవరిలో ఫిలిప్పీన్స్‌తో 375 మిలియన్ డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్న భారత్, ఆపరేషన్ సిందూర్ తర్వాత మరిన్ని విజయాలు సాధించింది. వియత్నాం ......

2

## నిందితులను అరెస్ట్ చేశాం..

### ప్రియాంక కుటుంబానికి న్యాయం చేస్తాం: హోంమంత్రి అనిత



వైద్య విద్యార్థిని ప్రియాంక ప్రమాద ఘటనపై హోంమంత్రి అనిత ఆరా

జిల్లా ఎస్పీతో మాట్లాడి దర్యాప్తు వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి

బాధితురాలి తండ్రికి ఫోన్ చేసి ప్రభుత్వ అండపై భరోసా ఇచ్చారు

నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని వెల్లడి

2

## అమెరికాలో డాక్టర్ రాజా కుమారుడి వివాహానికి హాజరైన మంత్రి నారా లోకేశ్

- అమెరికాలో జరిగిన వివాహ వేడుకకు మంత్రి నారా లోకేశ్ హాజరు
- గ్లోబల్ ఎన్నారై చీఫ్ డాక్టర్ రాజా కుమారుడి వివాహం
- తన అర్ధాంగి బ్రహ్మణితో కలిసి వేడుకలో పాల్గొన్న లోకేశ్
- నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్ దంపతులు



2

## ఇంటింటికీ టీడీపీ: 14 రోజుల్లో 40 లక్షల గడపలు..

## మంత్రులకు లోకేశ్ కీలక ఆదేశాలు

- 14వ రోజుకు చేరుకున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం
- 14 రోజుల్లో 40 లక్షల కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజలకు వివరణ
- క్షేత్రస్థాయిలో పర్యటించాలని మంత్రులకు నారా లోకేష్ ఆదేశం




2